క్లుప్తంగా

అంగన్‌వాడీ టీచర్ల ముందస్తు అరెస్టు

నిజామాబాద్ సిటీ: తమ సమస్యల పరిష్కారం కోసం 'ఛలో హైదరాబాద్' కార్యక్రమానికి వెళ్తున్న అంగన్‌వాడీ టీచర్లను గురువారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. బస్టాండ్ వద్ద, రైల్వేస్టేషన్ వద్ద వారిని అదుపులోకి తీసుకొని సమీప పోలీసు స్టేషన్లలో ఉంచారు. మధ్యాహ్నం సొంత పూచీకత్తుపై వారిని విడుదలచేశారు. అలాగే ధర్నాకు మద్దతు తెలిపిన సీఐటీయూ నాయకులు రమేష్‌బాబు, నూర్జహాన్‌లను గృహనిర్బంధం చేశారు.

జీతాలు విడుదల చేయాలి



డిచ్‌పల్లి: గత మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల జీతాలను వెంటనే విడుదల చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్ డిమాండ్ చేశారు. డిచ్‌పల్లి మండలం మెంట్రాజ్‌పల్లి గ్రామపంచాయతీ కార్మికులను గురువారం ఆయన కలిసి మాట్లాడారు. జీపీ కార్మికులు సకాలంలో జీతాలు అందక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి వెంటనే కార్మికుల జీతాలు విడుదల చేసి వారి కుటుంబాలు దసరా పండుగ జరుపుకునేలా చూడాలని విన్నవించారు. కార్యక్రమంలో కార్మికులు సాయిలు, శేఖర్, పాండు, జావిద్, నారాయణ, గంగవ్వ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో 'స్వచ్ఛతా హీ సేవ'



నిజామాబాద్ సిటీ: జిల్లాకేంద్రంలోని ఖిల్లా చౌరస్తా, రఘునాథ ఆలయం వద్ద గురువారం మున్సిపల్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. 'ఏక్ దిన్, ఏక్ గంటా, ఏక్ సాథ్, శ్రమదాన్' సందర్భంగా డిప్యూటీ కమిషనర్ రవిబాబు చెరువు సమీపంలోని పూడిక తీతను, పిచ్చిమొక్కలను తొలగింపజేశారు. అనంతరం సిబ్బంది ఇందూరును స్వచ్ఛ ఇందూరుగా మార్చుతామని ప్రతిజ్ఞ చేశారు. శానిటరీ ఇన్స్‌పెక్టర్లు, జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

డీసీసీబీ బ్యాంకులో..



నిజామాబాద్ సిటీ: పనిచేసే ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డీసీసీబీ బ్యాంక్ అధికారులు నాగభూషణం వందే తెలిపారు. జిల్లా కేంద్రంలోని డీసీసీబీ బ్యాంక్ ఆవరణలో గురువారం స్వచ్ఛతాహిసేవా కార్యక్రమంలో వారు పాల్గొని పరిసరాలు శుభ్రం చేశారు. కార్యక్రమంలో జనరల్ మేనేజర్ అనుపమ, అధికారులు సుమమాల, లింబాద్రి, గజానంద్, అజయ్ రెడ్డి, భీమ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపు

నిజామాబాద్ సిటీ: జిల్లాకేంద్రంలోని నాగారం, డీఎస్‌కాలనీ, దొడ్డికొమురయ్య కాలనీల్లో రోడ్డును ఆక్రమించి నిర్మించిన అక్రమ నిర్మాణాలను గురువారం టౌన్‌ప్లానింగ్ అధికారులు తొలగించారు. ఏసీపీ శ్రీనివాస్, ఏసీపీ శ్రీధర్ రెడ్డిల ఆదేశాలతో ఆక్రమణల తొలగింపు కార్యక్రమాలు చేపట్టినట్లు టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్ రాజేశ్ తెలిపారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	1,19,200	వెండి(కిలో)	1,43,500
22 క్యారెట్స్	1,17,800		- నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	160
		లైవ్	120
స్కిన్‌లెస్	180	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	గాజరుగడ్డ	40	80
బెండకాయ	30	60	పచ్చిమిర్చి	30	60
బీరకాయ	50	100	దోసకాయ	25	50
దొండకాయ	40	80	ఆలుగడ్డ	20	40
బీర్నీసుకాయ	50	100	గోబిగడ్డ	15	30
కాకరకాయ	40	80	గోబిపువ్వు	30	60
వంకాయ	30	60	బీట్‌రూట్	35	70
పాలకూర	50	100	కరివేపాకు	40	80
మెంతికూర	70	140	చామగడ్డ	30	60
కొత్తిమీర	50	100	చిక్కుడుకాయ	30	60
పుదీనా	50	100	గోరుచిక్కుడు	40	80
క్యాప్సికం	50	100			

-సుభాష్‌నగర్



కలెక్టరేట్‌లో బతుకమ్మకు పూజలు నిర్వహిస్తున్న కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, అధికారులు



వివిధ ఆకృతుల్లో తయారు చేసిన బతుకమ్మలు



బతుకమ్మ ఆడుతున్న మహిళ ఉద్యోగులు

ఉద్యోగుల బతుకమ్మ సంబురం

- కలెక్టరేట్‌లో ఘనంగా వేడుకలు
- పాల్గొన్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి

నిజామాబాద్‌అర్బన్: జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఉద్యోగులు బతుకమ్మ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. వర్షాన్ని లెక్కచేయకుండా మహిళ ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. బోధన్ ఎమ్మెల్యే పి సుదర్శన్‌రెడ్డి, కలెక్టర్ టి వినయ్‌కృష్ణారెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్ తదితరులు వేడుకల్లో పాల్గొని గౌరీమాతకు, బతుకమ్మకు పూజలు చేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో బతుకమ్మలను అందంగా పేర్చారు. టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు సుమన్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రమణ్‌కుమార్, కలెక్టరేట్ ఏవో ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కోర్టులో..

నిజామాబాద్ లీగల్: నిజామాబాద్ జిల్లా కోర్టులో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. జిల్లా జడ్జి జీవీఎం భారతలక్ష్మి, సీనియర్ సివిల్ జడ్జ్ సాయి సుధా, మొదటి అదనపు కోర్టు మెజిస్ట్రేట్ కుష్బూ ఉపాధ్యాయ, మహిళ న్యాయవాద ప్రతినిధి రమాదేవి బతుకమ్మ ఆడారు.

నగరంలోని పలు కళాశాలలో..

నిజామాబాద్ అర్బన్/నిజామాబాద్ రూరల్: నగరంలోని ఎస్ఎస్ఆర్ కళాశాల, నిషిత డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు, అధ్యాపకులు వేడుకల్లో పాల్గొని, బతుకమ్మ ఆడారు. కంఠేశ్వర్‌లో గౌడ సంఘం బతుకమ్మ వేడుకల్లో పీసీసీ చీఫ్ సతీమణి సంధ్యారాణి, గౌడ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



కలెక్టరేట్‌లో బతుకమ్మలను తీసుకువస్తున్న మహిళా ఉద్యోగులు, టీఎన్జీవోస్ నాయకులు



వేడుకలను తిలకిస్తున్న అధికారులు, నాయకులు



బతుకమ్మతో పీసీసీ చీఫ్ సతీమణి సంధ్యారాణి



నగరంలోని స్నేహ సొసైటీలో..



ఎస్ఎస్ఆర్ కళాశాలలో..



నిశిత డిగ్రీకళాశాలలో..

దీన్ దయాల్ ఉపాధ్యాయకు ఘన నివాళి

నిజామాబాద్ నాగారం: నగరంలోని బీజేపీ కార్యాలయంలో గురువారం భారతీయ జనతాపార్టీ సిద్ధాంతకరత్త పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా దీన్ దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ధన్‌పాల్ మాట్లాడుతూ.. దీన్ దయాల్ జీ రూపొందించిన ఏకాత్మతా మానవతా వాదం సిద్ధాంతం ఆధారంగానే బీజేపీ మూడు సార్లు వరుసగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగిందన్నారు. అలాగే ప్రపంచ దేశాలకు భారత్ ఆదర్శంగా నిలుస్తుందన్నారు. భారత దేశాన్ని విశ్వగురువుగా నిలబెట్టాలన్న శ్యామప్రసాద్ ముఖర్జీ, దీన్‌దయాల్ ఉపాధ్యాయ, అటల్ జీ, అద్వానీలా కల సాకారం చేయాలన్నా, ఈ దేశాన్ని అఖండ భారతంగా తీర్చిదిద్దలన్నా కార్యకర్తలు ఇదే స్ఫూర్తితో పని చేయాలనీ సూచించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి, రాష్ట్ర కార్యదర్శి స్రవంతి రెడ్డి, నాయకులు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, పోతంకర్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. అలాగే నగరంలోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్‌ట్రక్షన్‌లో నిర్వహించిన దీన్ దయాల్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే ధన్‌పాల్ పాల్గొని, నివాళులు అర్పించారు. కార్యక్రమంలో డీఈవో అశోక్, సొసైటీ ప్రతినిధులు సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.



స్నేహ సొసైటీలో దీన్ దయాల్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్

సంక్షిప్తం

ఆర్థికసాయం అందజేత



సిరికొండ: మండల కేంద్రానికి చెందిన గీత కార్మికుడు శ్రీనివాస్‌గౌడ్ ఇటీవల తాటి చెట్టు పైనుంచి పడి గాయపడ్డాడు. దీంతో బాధితుడికి గురువారం యూఏఈ కౌండిన్య కమిటీ సభ్యులు రూ.85వేల ఆర్థిక సాయం అందజేశారు. కమిటీ ఉపాధ్యక్షులు వంశీగౌడ్, రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, దేవాగౌడ్, ఆర్మూర్ రాజేందర్‌గౌడ్, శ్రీకాంత్‌గౌడ్, గణేష్‌గౌడ్, పెంటయ్యగౌడ్, పెద్దరాజేందర్‌గౌడ్, రామాగౌడ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



సిరికొండ: మండల కేంద్రంతో పాటు మైలారం గ్రామంలో పలు బాధిత కుటుంబీకులను ఎమ్మెల్యే భూపతిరెడ్డి గురువారం పరామర్శించారు. సిరికొండలో సుదర్శన్‌రెడ్డి తల్లి మృతి చెందగా ఆతడిని, మైలారం తొలి సర్పంచ్ రాజపండరి కుటుంబీకులను, గుండెపోటుతో మృతి చెందిన పార్టీ నాయకుడు కేఎస్‌గౌడ్ కుటుంబీకులను ఎమ్మెల్యే ఓదార్చారు. వారి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. నాయకులు వెల్మ భాస్కర్‌రెడ్డి, బాకారం రవి, లింగారెడ్డి, దేగాం సాయన్న, గాదారి నర్సారెడ్డి, భాస్కర్‌రెడ్డి, సతీష్, రాజారెడ్డి, కొండూర్ రాంరెడ్డి పాల్గొన్నారు.

బతుకమ్మ కవి సమ్మేళనంలో ఘనపురం



నిజామాబాద్ రూరల్: హైదరాబాద్‌లో గురువారం తెలంగాణ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కవి సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లాకు చెందిన కవి, సారంగపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు ఘనపురం దేవేందర్ పాల్గొని, బతుకమ్మ అంతరార్థంపై 'నేను' అనే శీర్షికతో కవితా పఠనం చేసి ఆకట్టుకున్నారు. నిర్వాహకులు ఆయనను జ్ఞాపిక, నగదు బహుమతితో సత్కరించారు.

మెజీషియన్ రంగనాథ్‌కు జాతీయ పురస్కారం



నిజామాబాద్ రూరల్: సీనియర్ మైండ్ పవర్ మెజీషియన్ రంగనాథ్ గురువారం బీవీ పట్టాభిరామ్ స్మారక జాతీయ పురస్కారం అందుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు ఏనుగు నరసింహారెడ్డి, సైకలాజికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కరీం ఆయనకు పురస్కారం అందజేశారు.

నూతన కార్యవర్గానికి సన్మానం

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని కలెక్టరేట్‌లో గురువారం జిల్లా రెవెన్యూ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని రెవెన్యూ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంలో ముందుంటామని సంఘం అధ్యక్ష కార్యదర్శులు రమణారెడ్డి, ప్రశాంత్ అన్నారు. ఉద్యోగులు రవీందర్, సాయినాథ్, సంతోష్, గిరి, రాజమోహన్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఫార్మసిస్ట్‌డే



నిజామాబాద్ నాగారం: నగరంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ఆయూష్ విభాగంలో గురువారం ప్రపంచ ఫార్మసిస్ట్‌డే ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాలోని ఫార్మసిస్టులను జిల్లా ఆయుష్ విభాగం ఇన్‌చార్జి గంగాదాస్, వెంకటేష్‌లు ఘనంగా సన్మానించారు. ఆయుష్ విభాగం ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి న్యావానంది పురుషోత్తం, ఫార్మసిస్టులు వరలక్ష్మి, ఉమా ప్రసాద్, జయరాజ్, ధనలక్ష్మి, రమణ, నీరజ, రమేష్ ఉన్నారు.

నాన్‌స్టాప్ బస్సులు నడపాలి

డొంకేశ్వర్(ఆర్మూర్): నిజామాబాద్ నుంచి నందిపేట్ వరకు నడుపుతున్న నాన్‌స్టాప్ బస్సులను డొంకేశ్వర్ వరకు పొడిగించాలని బీజేపీ సీనియర్ నాయకులు ఆరే గంగాధర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం రీజినల్ మేనేజర్‌కు ఫోన్ ద్వారా ఆయన విన్నవించారు.

పశుపోషణపై పాడిరైతులు శ్రద్ధ చూపాలి



మోపాల్‌లో పాడి రైతులకు పశు పోషణపై అవగాహన కల్పిస్తున్న రోహిత్ రెడ్డి

నిజామాబాద్ రూరల్: పాడి రైతులు పశువుల పోషణపై శ్రద్ధ వహించాలని జిల్లా పశువైద్య సంయుక్త సంచాలకులు రోహిత్‌రెడ్డి అన్నారు. మోపాల్‌లో గురువారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ.. పశువులు ఉండే షెడ్లను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని పాడి రైతులకు సూచించారు. పశువులకు వ్యాధులు సోకితే పశువైద్య అధికారిని సంప్రదించాలని కోరారు. మండల పశువైద్య అధికారి శిరీష, పశువైద్య సహాయకులు సురేష్, మురారి, జావిద్, అష్రఫ్, గంగారాం, రజనీకాంత్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా కొలిప్యాక్ రోడ్డు



కొలిప్యాక్ రహదారిపై ఏర్పడిన గుంతలు

జక్రాన్‌పల్లి: మండలంలోని కొలిప్యాక్ ప్రధాన రహదారిపై గుంతలు ఏర్పడి అధ్వానంగా మారింది. దీంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు కురుస్తుండటంతో రోడ్లపై గల గుంతల్లో వర్షపునీరు నిలిచి ఉంటుంది. ఈక్రమంలో వాహనదారులు గుంతలను గమనించక ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రోడ్డును బాగు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పేదల సొంతింటి కల సాకారం



సీతాయిపేట్‌లో గృహప్రవేశాలు చేస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి, కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి



లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి, కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి
- ధర్పల్లి మండలంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు

ధర్పల్లి: ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల సాకారమైందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. ధర్పల్లి మండలంలోని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన సీతాయిపేట్ గ్రామంలో గురువారం ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డితో కలిసి ఎమ్మెల్యే భూపతిరెడ్డి హాజరయ్యారు. లబ్ధిదారులకు తన తరఫున నూతన వస్త్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రూరల్ నియోజకవర్గంలో మొట్టమొదటిగా సీతాయిపేట్‌లో గృహప్రవేశాలు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్సీ కవిత పంచాయతీ ఆస్తుల కోసమే తప్ప ప్రజల కోసం కాదని ప్రజలు గమనించాలని సూచించారు.

బీసీ రిజర్వేషన్‌ను 42 శాతం అమలు చేసి, స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలనే చిత్తశుద్ధితోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నదన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్లకు విద్యుత్, తాగునీరు వంటి అన్ని మౌలిక వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, తహసీల్దార్ శాంతా, ఎంపీడీవో లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆర్మూర్ బాలరాజ్, నాయకులు రాములు, చెలిమేల నరసయ్య, మిట్టపల్లి గంగారెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాత నమోస్తుతే...



నాందేవ్‌వాడలో పూజలు చేస్తున్న మహిళలు



డిచ్‌పల్లిలోని ఏడో బెటాలియన్‌లో..

డిచ్‌పల్లి/నిజామాబాద్ రూరల్: నిజామాబాద్ రూరల్, అర్బన్ నియోజకవర్గాల్లో దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. వేడుకల్లో భాగంగా గురువారం దుర్గాదేవి భక్తులకు అన్నపూర్ణదేవిగా దర్శనం ఇచ్చారు. భక్తులు ఉదయం నూతన వస్త్రాలు ధరించి వివిధ ప్రాంతాల్లో కొలువుదీరిన అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు సమర్పించారు. కొన్ని మండపాల్లో మహిళలు సామూహిక కంకుమార్చన నిర్వహించారు. పలు మండపాల నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు. డిచ్‌పల్లిలోని ఏడవ బెటాలియన్‌లో అమ్మవారి ఆలయం వద్ద పోలీస్ సిబ్బంది కుటుంబాల మహిళలు ఒకరినొకరు గాజులు వేసుకొని కొత్త చీరలు వాయినం ఇచ్చుకున్నారు. చేతులకు గోరింటాకు పెట్టుకున్నారు. అనంతరం దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నగరంలోని అమ్మవెంచర్‌లో వారాహి మాత పంచలోహ విగ్రహానికి ఆలయ చైర్మన్ మంచాల జ్ఞానేందర్ గుప్త ప్రత్యేక పూజలు నిర్వహించారు.



కోటగల్లీలో బాలాత్రిపురసుందరి మండపంలో అమ్మవారు



గాజుల్‌పేటలో అమ్మవారు



అంబేద్కర్‌కాలనీలో..

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



నగరంలో బాధిత కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌజ్‌లో గురువారం అర్బన్ నియోజకవర్గంలోని పలు బాధిత కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అందజేశారు. ఈసందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల కంటే ఎక్కువగానే అమలు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ: మండలంలోని తూంపల్లి, కుర్దుల్‌పేట్ గ్రామాల్లో బాధిత కుటుంబాలకు గురువారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను స్థానిక కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. నాయకులు రాజేశ్వర్‌గౌడ్, తెడ్ల లక్ష్మణ్, తూంపల్లి ప్రసాద్, ప్రభాకర్, రవి, మురళి, ఖలీల్ పాల్గొన్నారు.

ఇందల్వాయి: మండలంలోని నల్లవెల్లి గ్రామంలో బాధిత కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పంపిణీ చేశారు. ఏఎంసీ డైరెక్టర్ దస్ల రాజు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షుడు దామ సుమన్, గంగారం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్ గ్రామంలో బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. నాయకులు విఠల్, ప్రధాన కార్యదర్శి బోండ్ల అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



సిరికొండ మండలంలో..



జక్రాన్‌పల్లి మండలంలో..